W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొ

5-5-2025



## గ్రామాభివృద్ధికి రూ.9.63 కోట్లు

- పల్లెలపై ప్రణాళికాబద్ధ దృష్టి
- చేగొమ్మకు కోటీ 63 లక్షల అభివృద్ధి బహుమతి
- కూసుమంచి-చేగొమ్మ గ్రామాల్లో సంక్షేమ జల్లు
- మంత్రి పొంగులేటి

09

ఏరా పిల్లలు.... వాలీబాల్ ఆడుతున్నట్టునారు.... నాకో ప్లేస్ ఇవ్వండి.... నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్య లోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు.



# "నేనూ ఆడతా

పాలేరు, మహా

## నర్సింహులగూడెంలో పొంగులేటి ఆటవిడుపు

- విద్యార్థులతో కలిసి వాలీబాల్ ఆడిన మంత్రి
- ఆట అనంతరం కాసేపు ఆటగాళ్లతో మాటముచ్చట

### విద్యార్థులతో ముచ్చట

ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని... విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

## అందరివాడు.. మన రఘు రాముడు

- నేటితో.. ప్రజాసేవలో ఏడాది పూర్తి చేసుకుంటున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం
- రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కంటూ ప్రత్యేక స్థానం
- 92.64 శాతంతో పార్లమెంట్ కు హాజరు
- ఇప్పటివరకు 60 అంశాలపై లోక్ సభలో ప్రస్తావన


02



## బడి శుభ్రత... భోజనంలో నాణ్యత..!

- ఉపాధ్యాయులకు, వంట నిర్వహాకులకు శిక్షణ
- 9,10 తేదిలలో జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు

09





# అందరివాడు.. మన రఘు రాముడు

- నేటితో.. ప్రజాసేవలో ఏడాది పూర్తి చేసుకుంటున్న ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం
- రాష్ట్ర రాజకీయాల్లో ఆయన కంటూ ప్రత్యేక స్థానం.. 92.64 శాతంతో పార్లమెంట్ కు హాజరు
- ఇప్పటివరకు 60 అంశాలపై లోక్ సభలో ప్రస్తావన.. పలువురు కేంద్ర మంత్రులను కలిసి ఉమ్మడి జిల్లా పరిధి సమస్యల వివరణ
- మున్నేరు, ఆకేరు వరదలప్పుడు ముంపు గ్రామాల్లో వారం రోజులపాటు పరామర్శలు, నిత్యావసర సరుకుల పంపిణీ
- ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని తన నియోజకవర్గాల్లో విస్తృత పర్యటనలు
- ఎన్ఆర్ఈజీఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధుల ద్వారా అభివృద్ధి పనులకు రూ. 145 కోట్ల కేటాయింపు
- ఇప్పటివరకు 1,147 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.. తద్వారా రూ. 2.28 కోట్ల లబ్ధి
- నేడు ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో వేడుకలు, రక్తదాన శిబిరం నిర్వహణ

ఇటు రాజకీయాల్లో, అటు ప్రజాసేవలో తనదంటూ ప్రత్యేక శైలిలో దూసుకుపోతున్న రామ సహాయం రఘురాం రెడ్డి పార్లమెంట్ సభ్యుడిగా గెలిచి నేటి(జూన్ 5వే తేదీ)కి తొలి ఏడాదిని పూర్తి చేసుకుంటున్నారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తూ.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. నిత్యం ప్రజలకు ప్రభుత్వపరంగా ఏదో ఒక లబ్ధి చేకూరేలా.. కృషి చేశారు.

ఖమ్మం, మహా

## ప్రజా సేవలో ఎప్పుడూ ముందే..

ప్రజల కష్టాలు ప్రత్యక్షంగా చూసి.. వారికి ప్రభుత్వ పరంగా.. వ్యక్తిగతంగా సాయం అందేలా ఎంపీ రఘురాం రెడ్డి విశేష కృషి చేస్తున్నారు. మున్నేరు, ఆకేరు వరదలప్పుడు ఎంపీ రఘురాం రెడ్డి వరద ప్రభావిత కాలనీలు, గ్రామాలకు వెళ్లి.. మోకాలి లోతు నీటిలో ఇంటింటికీ తిరుగుతూ బాధిత కుటుంబాలను పరామర్శించారు. వ్యక్తిగతంగా నిత్యావసర సరుకులు, గ్యాస్ స్ట వ్ లు పంపిణీ చేశారు.

అలాగే ఇప్పటివరకు.. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్, ఎంపీ ల్యాడ్స్ నిధులు మొత్తం రూ. 145 కోట్లను ఉభయ జిల్లాల్లో వివిధ అభివృద్ధి పనులకు వెచ్చించారు. అలాగే ఇప్పటివరకు 1,147 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్ ) ద్వారా రూ.2.28 కోట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## నేడు రక్తదానం

పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ప్రజా సేవలో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా.. గురువారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. అలాగే పలు సేవా కార్యక్రమాలు ఉంటాయి.

## 60 అంశాలపై ప్రస్తావన

ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి.. లోక్ సభ సమావేశాలకు సంబంధించి మొత్తం నాలుగు సెషన్ లలో 68 రోజులు జరగ్గా.. 63 రోజులు హాజరయ్యారు. మొత్తం 92.64 హాజరు శాతం నమోదయింది. 53 అన్ స్టార్డ్ ప్రశ్నలు, స్టార్డ్ ప్రశ్నలు మూడు, 377 నిబంధన కింద 4 మొత్తం 60 ప్రశ్నలు సంధించారు. ఇందులో ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన అంశాలను ప్రస్తావించారు.



## డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ మార్పు కోరి..

కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ ని గతేడాది నవంబర్ 27వ తేదీన కలిసి.. ఖమ్మం - దేవరపల్లి అలైన్మెంట్, కోదాడ - ఖమ్మం హైవే పురోగతి, పాన్నేకల్ - దంసలాపురం మార్గంలో సర్వీస్ రోడ్డు మంజూరుకు కృషి చేశారు. కేంద్ర రైల్వే మంత్రిని, రైల్వే జీఎంలను కలిసి.. పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల మీదుగా వెళ్ళనున్న డోర్నకల్- మిర్యాలగూడ రైల్వే లైన్ అలైన్మెంట్ మార్చాలని కోరి.. ప్రత్యామ్నాయంగా పాపటపల్లి కురవి మరిపెడ మీదుగా రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవించారు. అలాగే.. ఖమ్మం, కొత్తగూడెంలలో దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న రైల్వే స్టేషన్ల ఎదుటి రోడ్ల విస్తరణ పనులకు మోక్షం కలిగేలా కృషి చేశారు.



## ఈ ఏడాది కాలంలో.. ప్రధాన అంశాలు కొన్ని ఇలా..

పార్లమెంట్లో తొలి అంశంగా.. మరుగున పడిన కొత్తగూడెం విమానాశ్రయం అంశాన్ని లేవనెత్తారు. పలుమార్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుని కలిసి వివరించడంతో.. ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ( ఏఐఏ) నుంచి ప్రత్యేక బృందం వచ్చి కొత్తగూడెంలో సర్వే పూర్తి చేసింది.



# ఆరోగ్య కేంద్ర సేవలపై నమ్మకం కల్పించాలి

## వైద్యాధికారులు, సిబ్బంది సమయపాలన పాటించాలి

**తిరుమలాయపాలెం, మహా:** రాష్ట్ర ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఆరోగ్య కేంద్రాల పట్ల ప్రజల్లో నమ్మకం కలిగించాలని అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని ఫార్మసీ, ప్రాథమిక పరీక్ష గది, ఆసుపత్రిలో మందుల నిల్వలు, సాధారణ ప్రాథమిక వైద్య సేవలు, గర్భిణీ మహిళలకు అందుతున్న సేవలు, ఆసుపత్రి నిర్వహణ, ప్రజలకు అందించనున్న చికిత్సలు, క్యాజువాలిటీ, ఓపీ సేవలు, ల్యాబ్ లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షలు, చిన్నారులకు ఇచ్చే వ్యాధి నిరోధక టీకాల స్టాక్, వివిధ రకాల ఔషధ వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. గర్భిణులకు అందించు వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో రికార్డుల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. 30 పడకల ఆసుపత్రిలోని క్యాజువాటీ లో నేరుగా రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అదనపు కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని, రోగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం వైద్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, రోగులతో సేవాభావంతో మెలుగుతూ, మెరుగైన వైద్యసేవలు అందించాలని తెలిపారు. సమయపాలన వైద్యాధికారులు, సిబ్బంది ఖచ్చితంగా పాటించాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా స్టాక్ పూర్తికాక ముందే ఇండెంట్ చేసి మందులను నిల్వ ఉంచుకోవాలన్నారు. సురక్షిత ప్రసవ కేలండర్ ప్రకారం గర్భిణీ స్త్రీలకు సరైన మందులు, సూచనలు ఇవ్వడం, సాధారణ ప్రసవాలపై ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని, విధిగా మందులను అందించాలని, దగ్గర ఉండి గర్భిణీలు క్రమం తప్పకుండా ఐరన్, విటమిన్ టాబ్లెట్లు వేసుకునే విధంగా చూడాలని తెలిపారు. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ లో వైద్య సిబ్బంది కృషి చాలా అవసరమని కలెక్టర్ అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తన విధానం మరింత మెరుగ్గా ఉండాలని, మనం ప్రజలకు సేవ చేయడం కోసం ఉన్నామనే ఆలోచనా విధానంతో పని చేయాలని, పేషెంట్లతో మర్యాదగా ప్రవర్తించడం, సేవా దృక్పథంతో పని చేయడం వైద్య శాఖలో చాలా అవసరమని అన్నారు. ఆసుపత్రి సిబ్బంది అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడానికి వీలు లేదని, ఆసుపత్రి సిబ్బంది సకాలంలో హాజరు కావాలని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న ప్రతి మందుల వివరాలను తెలిసేలాగా బోర్డు పై వివరాలను నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, అధికారులు, తదితరులు ఉన్నారు.

## భూభారతి అవగాహన సదస్సు



**టేకులపల్లి - మహా :** టేకులపల్లి మండలం బేతంపూడి గ్రామంలో భూభారతి చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్భంగా మాట్లాడుతూ... భూభారతి చట్టం పేదల చుట్టం అని భూ సమస్యల పరిష్కారానికి రైతులు దరఖాస్తులు చేసుకోవాలని సమస్య పరిష్కారానికి మార్గం అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో టేకులపల్లి ఎమ్మార్వో లంకపల్లి వీరభద్రం, ఆర్ ఐ రత్తయ్య, రెవిన్యూ సిబ్బంది, రైతులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విత్తన దుకాణాలను తనిఖీ



**తల్లాడ, జూన్, 04( మహా):** తల్లాడ పట్టణంలో ఉన్న విత్తన దుకాణాలను బుధవారం తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్, తల్లాడ ఎస్సై వెంకటకృష్ణతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా విత్తన దుకాణదారులకు పలు సూచనలు చేశారు. విత్తనాలను అనుమతి ఉన్న కంపెనీ ల నుండి తెచ్చుకోవాలని పేర్కొన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు తప్పని సరిగా రశీదులు తీసుకొని దగ్గర పెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు అమ్మకాలు జరపాలని, సీడ్ యాక్ట్ ప్రకారంగా రిజిస్టర్స్ నిర్వహించాలని సిబ్బందికి తెలిపారు. విత్తనాల్లో తేడాలు ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు సిబ్బంది ఉన్నారు.

## కృత్రిమ మేధస్సుపై అవగాహన సదస్సు

**ఖమ్మం సిటీ, మహా:** కృత్రిమ మేధ ప్రపంచ గతిని మార్చగలదని యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ డా ఎ. దామోధర్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహనా సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న డా దామోధర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంటర్నెట్ తరువాత ప్రపంచాన్ని ప్రభావితం చేసిన అంశాలలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మరియు మెషీన్ లెర్నింగ్ కీలక భూమిక వహిస్తాయని అభిప్రాయపడ్డారు. కళాశాలలోని తృతీయ సంవత్సర సి.యస్.ఈ., (ఏఐ యమ్ఎల్) విద్యార్థులకు నిర్వహించిన సదస్సులో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ రోబోటిక్స్ మరియు సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు తయారీలలో కృత్రిమ మేధ తన ఉనికిని చాటుకున్నట్లు అభిప్రాయపడ్డారు. ప్రపంచ స్థాయిలో 2 శాతం శాస్త్రవేత్తలలో ఒకరైన యన్.ఐ.టి. గోవా ప్రొఫెసర్ ఎడ్ల దామోధర్ రెడ్డి తమ కళాశాలను సందర్శించి ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ లో విద్యార్థులు చేపట్టిన ప్రాజెక్టను పరిశీలించి విద్యార్థులను అభినందించారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు కావలసిన సూచనలను మరియు సలహాలను అందించి వారిలోని సృజనాత్మకతను పొగిడారని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా డా ఎ. డామోధర్ రెడ్డిని విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, డా యస్. శ్రీనివాసరావు, కళాశాల ఇన్నోవేషన్ మరియు ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జ్ డా స్ఫూర్తి, అశ్విని, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి విత్తనాల్లో సిండికేట్ దందా!



## అధికారులకు సవాల్ విసిరిన వ్యాపారులు

- ఒకే ధరకు ఏ గ్రేడ్.. బి గ్రేడ్ విత్తనాలు అమ్మకం
- ఫార్మా మాదిరిగా బ్రాండ్ మాయల విత్తనాలు
- 200 రూపాయల విత్తనం 900కి!
- అసోసియేషన్‌లో నిర్ణయించుకున్న వ్యాపారులు
- నిబంధనలు అతిక్రమించిన వ్యాపారులపై చర్యలు
- అధికారుల దాడుల్లో దొరకని వైనం
- ఇది ఖమ్మం సిండికేట్ మార్క్

**ఖమ్మం, మహా:** "విత్తన సంచిలో వంచన పత్తి రైతు కన్నీటి కథ" విత్తన సంచిలో పెట్టుకున్నది విత్తనమేకాదు ఒక రైతు నమ్మకం, కుటుంబ భవిష్యత్తు, అప్పుల గుడిసెకు వెలుగు కావాలన్న ఆకాంక్ష. ఖమ్మం జిల్లాలో పత్తి విత్తనాల సీజన్ ప్రారంభమయ్యే ప్రతి సంవత్సరం రైతు గుండెలో ఆశల వసంతం మొదలవుతుంది. కాని ఈ ఆశల తోటను గుత్తిగా పీకేస్తోంది విత్తన వ్యాపార మాఫియా. విత్తన సంచుల్లో మొలకలు మోసం రూపంలో బహిరంగంగానే చిగురిస్తున్నాయి. వ్యవసాయ శాఖ కళ్ళముందే 'బ్రాండు' మాయాజాలం, ప్యాకింగ్ దందా, రీ-ప్యాకింగ్ మోసాలు, అసోసియేషన్ ఆధ్వర్యంలోనే సాగుతున్న ధరల పన్నాగం అన్నీ కలిసి వ్యవసాయాన్ని వ్యాపార దోపిడీకి పరాకాష్ఠగా మార్చాయి.పత్తి విత్తనాల పేరుతో జనరిక్ మాదిరిగా వ్యాపార మాయాజాలం నడుస్తోంది. ఒకే కంపెనీ విత్తనానికి రెండు రకాలు ఒకదాన్ని ?600కి కొనుగోలు చేసి, మరొకదాన్ని "గ్రూప్ ఎ" పేరిట ?900కు విక్రయిస్తున్న తంత్రం రైతును గందరగోళానికి గురిచేసి మోసపుచ్చే కుట్ర. అసలు కంపెనీలు, నకిలీ విత్తనాల మధ్య తేడా చెప్పలేని స్థాయికి వ్యవస్థ దిగజారింది. ఈ మోసం అంతటా వ్యాపించిన నేపథ్యంలో రైతన్న మొలక రాని విత్తనంతో తన జీవితాన్నే గుప్పిట్లో పెట్టేస్తున్నాడు. నష్టం వాటిల్లినా బాధ్యత విత్తన కంపెనీదీ కాదు, డీలర్‌దీ కాదు చివరకు రైతన్న ఒంటరినే మిగిలిపోతున్నాడు. ఇదంతా సాధ్యమవుతుందంటే, వెనుక అసోసియేషన్ స్థాయి కుట్రే కీలకం. ఖమ్మం అగ్రి డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిండికేట్ రూపుదిద్దుకొని 'గ్రూప్ ఎ', 'గ్రూప్ బి లుగా వర్గీకరించి ధరల నియంత్రణ కొనసాగుతోంది. అసలైన బ్రాండ్లను అండర్‌సేల్ చేస్తూ మార్కెట్‌ను తమ చేతుల్లోకి తీసుకోవాలన్న వ్యూహంతో చిన్న డీలర్లను కూడా తలనొప్పిగా మార్చారు. రైతన్నలు మోసపోతున్నవారు మాత్రమే కాదు నిజాయితీగా వ్యాపారం చేయాలనుకునే చిన్న డీలర్లు కూడా ఈ మోసపు అల్లికలో చిక్కుకుపోతున్నారు. ఇది వ్యవస్థాపిత వ్యాపార దోపిడీ వ్యవసాయాన్ని చీకట్లోకి తోసే కుట్ర. ఈ నేపథ్యంలో ప్రభుత్వ వ్యవసాయ శాఖ, మార్కెట్ కమిటీలకు తక్షణమే హస్తక్షేపం చేసి మోసాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. ప్రతి విత్తన సంచిపై స్పష్టమైన ధర, తయారీ తేదీ, కంపెనీ పేరు, కోడ్ నంబర్ వంటి సమాచారం ఉండేలా విధానాలు తీసుకురావాలి. రీ-ప్యాకింగ్‌కు చెక్ వేయాలి. అసోసియేషన్ల పేరుతో సాగుతున్న ధరల నియంత్రణపై దర్యాప్తు జరిపించాలి. రైతన్న ఆశల్ని కాపాడాలంటే, వ్యవస్థను సంస్కరించాల్సిన అవసరం వచ్చింది.

### విత్తన వ్యాపారంలో సిండికేట్ ఆధిపత్యం

ఖమ్మం అగ్రి డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యదర్శులు ఇచ్చిన పిలుపుతో గ్రూప్ ఎ కంపెనీలను 900కి మాత్రమే అమ్మాలి, "గ్రూప్ బి" విత్తనాలను 800-850 మధ్య అమ్మాలి అని నిర్ణయించారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న వ్యాపార సంక్షోభాన్ని రైతులు ఊహించలేరు. అసలు బ్రాండ్లను అండర్ సేల్ చేసే చిన్న డీలర్లను వాణిజ్యంగా ముట్టడి చేస్తున్నదీ సిండికేట్.

### మోసపోతున్న రైతన్న

తన దినసరి కూలితో కూడిన డబ్బును విత్తనాలపై పెట్టుబడి పెట్టిన రైతు, తీరా ఆ విత్తనం మొలకెత్తకపోతే నష్టాన్ని పూచుకుంటాడు. అతడి కుటుంబం అప్పుల ఊబిలో పడుతుంది. కంపెనీకి, డీలర్‌కు బాధ్యత ఉండదు. కంపెనీకి ఫిర్యాదు చేసినా, "వ్యవస్థాపిత మోసం కాదు" అనే మాట వినిపిస్తుంది. విత్తనం మొలకెత్తనిదా? విత్తన నాణ్యత పరీక్షలివ్వనిదా? ఏమీ తెలియదు.

### అసలైన కంపెనీల గుర్తింపు కాకుండా 'ప్యాకింగ్ వ్యూహం'

ఏ కంపెనీ విత్తనం ఏ గ్రేడ్‌కు చెందిందో బయటకు చెప్పకుండా, ప్యాకింగ్‌లను స్పెషల్ కోడ్ లాగా మార్చారు. అందులో డీలర్లకు మాత్రమే అర్థమయ్యే గుర్తింపులతో విత్తనాల బస్తాలు తయారవుతున్నాయి. అధికారులు తనిఖీలు చేసినా కూడా ఏ కంపెనీదని గుర్తించలేని పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల రైతులకు అసలు బ్రాండ్ ఏమిటో తెలుసుకునే అవకాశం లేకుండా పోతుంది. ఇది వ్యవసాయ రంగంలో మానవతా విరుద్ధంగా నిలుస్తోంది.

### మోసంపై చర్యలు తీసుకోవాలి

ఈ పరిస్థితుల్లో అసో సియేషన్ నా యకులు, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి. విత్తనాల ధరలపై పారదర్శకత ఉండాలి. ప్రతి సంచి ప్యాకింగ్‌పై కంపెనీ పేరు, ధర, మాన్యుఫ్యాక్చరింగ్ కోడ్ ఉండేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలి. రీ-ప్యాకింగ్ వ్యవస్థను పూర్తిగా నిషేధించాలి.

### జనరిక్ విత్తనాల మోసం

బయో కంపెనీల విత్తనాలను రూ. 250కి కొని, అదే విత్తనాన్ని రూ.600కి అమ్మడం సాధారణంగా మారింది. బ్రాండ్ పేరును మారుస్తూ, మార్కెట్ లో వదిలే ఈ వ్యూహాలు ఫార్మాస్యూటికల్ రంగంలోని జనరిక్ ఔషధాల మాదిరిగా వ్యవహరిస్తున్నాయి. రైతు నమ్మకాన్ని వాడుకుంటూ "ఇది నయా విత్తనం" అని చెబుతూ నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు.

### తలకిందులవుతున్న వాస్తవాలు

ఎన్నిసార్లు అధికారుల తనిఖీలు జరిగినా విత్తన వ్యాపారుల నైపుణ్యం ముందు విఫలమవుతున్నాయి. ప్యాకింగ్ లో గుర్తించలేని విధంగా ప్యాకెట్లు తయారుచేస్తుండటంతో మోసాలు బయట పడడం లేదు. రైతులు అసలైన విత్తనమని భావించి పెట్టుబడి పెట్టిన తరువాతే బాధ్యతలు బయటపడుతున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ నకిలీ వ్యవహారంపై సూక్ష్మస్థాయి విచారణ చేసి అసలైన మోసగాలను పట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- రాజకీయాలకతీతంగా నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు అమలు
- ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాల పంపిణీ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**ఖమ్మం రూరల్,మహా:** అర్హులైన నిరుపేదలందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం మంత్రివర్యులు టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంత లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారుల ముఖాలలో ఆనందం చూస్తుంటే తాను భావోద్వేగానికి లోనయ్యానని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన అద్భుతంగా ఉంటుందని అన్నారు. గత పాలకులు ఎమ్మెల్యే నివాసాలు, ప్రభుత్వ భవనాల మీద పెట్టిన శ్రద్ధ పేద ప్రజల ఇండ్లపై పెట్ట లేదని, పేద ప్రజల సొంతింటి కలను విస్మరించిందని అన్నారు. 22 వేల 500 కోట్ల రూపాయలను పేద ప్రజల సొంతింటి కల కోసం ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సరం కేటాయించిందని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ పేదల సంక్షేమం అజెండాగా పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ప్రతి నియోజకవర్గానికి 3 వేల 500 ఇండ్లు, చెంచులకు పూర్తి స్థాయిలో మంజూరు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిరుపేదలకు



మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం పెట్టె ప్రతి రూపాయి పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గత పాలకులు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయ లకే గ్యాస్ సిలిండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్ రావు, ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ఎకరానికి 12వేలు పెంచాం

రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. ప్రస్తుతం ప్రజలకు అందించే ఇండ్లు మొదటి విడత మాత్రమేనని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని, ఏదులాపురం మున్సిపాలిటీ లో ప్రస్తుతం 520 మందికి ఇల్లులు మంజూరు చేసినట్లు, ఇంకా అర్హులున్నారని, వారికి కూడా ఇస్తామని, నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతుందని మంత్రి తెలిపారు. లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు అందాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని, నాణ్యమైన ఇల్ల నిర్మాణంపై జిల్లా స్థాయి అధికారి నుంచి పంచాయతీ కార్యదర్శి వరకు అవసరమైన శిక్షణ అందించామని, పైలెట్ ప్రాజెక్టు క్రింద ముందస్తుగా ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి ఇప్పటి వరకు 50 ఇండ్లు పూర్తి చేశామని, 500 ఇండ్లు వివిధ దశలలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

### పొంగులేటి సహాయం మరువలేనిది

ప్రజాధనం భారీగా ప్రభుత్వం వినియోగిస్తున్న నేపథ్యంలో పూర్తి స్థాయిలో సద్వినియోగం జరిగేలా చూస్తున్నామని, అనర్హులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇండ్లు మంజూరు చేయడం లేదని అన్నారు. పేదలకు ఇండ్లు మంజూరు చేస్తే వారి జీవితంలో మంచి మార్పు వస్తుందని, అటువంటి అవకాశం మంత్రి వర్యులు తనకు కల్పించడం అదృష్టంగా భావిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులు మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల కాలంగా సొంతింటి కోసం అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ తమకు మంజూరు కాలేదని, ప్రజా ప్రభుత్వంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయంతో తమకు ఇండ్లు మంజూరు కావడం సంతోషంగా ఉందని అన్నారు.



## ఉట్లపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ

**అశ్వారావుపేట, జూన్ 4, మహా:** అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి పంచాయతీలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులకు పంచాయతీ కార్యదర్శి రజిని ఇళ్లకు సంబంధించిన పట్టాలు అందజేశారు. పదేళ్లుగా ఎదురు చూస్తున్న ఇల్లు కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఇల్లు కలగానే అనిపించేది, ఇప్పుడు నిజమైంది అంటూ సంతోషం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు సత్యం, రామకృష్ణ, సాధు జోషి, వేముల అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొవ్వసి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు

**తల్లాడ, జూన్, 4 ( మహా):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఏఆర్ కానిస్టేబుల్ గొడ్ల సురేష్, సుమలత దంపతుల కుమార్తె ప్రవస్థశ్రీ పుష్పలంకరణ, కుమారుడు యశ్విత్ సిహ్న పంచకట్టు వేడుక బుధవారం గ్రామంలోని మహాలక్ష్మి కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ళ జోసెఫ్, సొసైటీ డైరెక్టర్ గోవింద్ శ్రీనివాసరావు, యల్లంకి వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ నాయకులు దొడ్డ చిన్న శ్రీనివాసరావు హాజరై చిన్నారులకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గొడ్ల బాబురావు, కొత్తపల్లి విజయ్, మహేష్, ఇసనపల్లి శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు



## సేంద్రియ వ్యవసాయ సాగుపై అవగాహన



**దమ్మపేట ,జూన్ 4 మహా:** ఖరీఫ్ సీజన్‌లో రైతులు అనుసరించాల్సిన వ్యవసాయ సాగు పద్ధతులు , సేంద్రియ వ్యవసాయ ఉపయోగాలు తదితర అంశాలపై బుధవారం అవగాహనా సదస్సు ఏర్పాటు చేశారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల కు చెందిన శాస్త్రవేత్తలు ఈ సాగు విధానంపై మండలంలోని వడ్లగూడెం రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. వాటిలో ముఖ్యంగా ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు సూచించిన ఆరు ప్రధాన అంశాల గురించి రైతులకు వివరించారు. వ్యవసాయంలో రైతులు తక్కువ యురియా వాడి సాగు ఖర్చు తగ్గించాలన్నారు .అవసరం మేరకు రసాయనాలు వాడి భూమి ఆరోగ్యం కాపాడటం రైతుల భాద్యతగా గుర్తుంచుకోవారన్నారు .పురుగుమందులు ,విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదులు భద్రపరచి , వాటివలన ఏ విధమైన నష్టం కలిగితే నష్టపరిహారాన్ని పొందే అవకాశం ఉందన్నారు. సాగు నీటిని ఆదా చేయడంతో పాటుగా వ్యవసాయ సాగులో పంట మార్పిడి విధానాన్ని పాటించండం వలన సుస్థిర ఆదాయాన్ని పొందవచ్చని తెలిపారు. చెట్లని పెంచండి, పర్యావరణాన్ని కాపాడండి అనే అంశాల పై అవ గాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు రైతులు కళాశాల విద్యార్థులు, గ్రామ పంచాయితీ కార్య దర్శి మురళి పాల్గొన్నారు.

## జిల్లాలో మూడు నెలల బియ్యం పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 4 (మహా): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు ఈసారి మూడు నెలలకు సంబంధించి సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి రుక్మిణీ దేవి తెలిపారు. జిల్లాలో ఆదివారం బియ్యం పం పిణీ మొదలుకాగా, ఆమె పలు రేషన్ షాపు ల్లో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీసీఎస్ఓ మాట్లాడుతూ, కార్డుదారులకు అవసరమైన 17287 వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి చౌకధరల దుకాణాలకు దశల వారీగా తరలించుచున్నామని తెలిపారు. ఈనెలలో 30వ తేదీ వరకు బియ్యం పంపిణీ ఉంటుందని, డీలర్లు సమయ పాలన పాటించాలని సూచించారు. జిల్లాలోని 443 రేషన్ షాపులలో నేటి వరకు 32,488 మంది కార్డుదారులు బియ్యం తీసుకున్నారని డీసీఎస్ఓ రుక్మిణీ దేవి తెలిపారు

# విశ్వకర్మ పథకాన్ని అమలు చేయాలి

### బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు



**ఖమ్మం, మహా:** కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో బడుగు, బలహీనవర్గాల వారిలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. విశ్వకర్మ పథకం ద్వారా 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు జీవనోపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా రెవిన్యూ అధికారి(డిఆర్ఓ) పద్మజకు బిజెపి శ్రేణులు బుధవారం వినతిపత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ 18 వర్గాలకు చెందిన చేతివృత్తిదారులకు శిక్షణతో పాటు అలవెన్సులు అందజేయాలని, దాంతో పాటు శిక్షణ పూర్తయిన తర్వాత రూ.1 లక్ష లోను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ముఖ్యంగా సరిపడా శిక్షణ కేంద్రాలు లేకపోవడంతో పాటు బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో పథకం అమలుకు నోచుకోలేకపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికీ ఉపాధి కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ పథకం అధికారుల అలసత్వంతో నిర్వీర్యమవుతుందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులతో పర్యావేక్షించి, శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు బ్యాంకర్లు రుణాల మంజూరు విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక శిక్షణ పూర్తి చేసుకున్న వారి పట్ల బ్యాంకర్లు నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నారని, బ్యాంకర్ల నుండి పిలుపురాకపోవడంతో రుణాలు మంజూరు కాక అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. దాంతో పాటు సుమారు రూ.1లక్ష మంజూరు చేయాల్సిన బ్యాంకు రుణం కేవలం రూ.50,000 మాత్రమే మంజూరు చేయడంతో నిధులు సరిపోక లబ్ధిదారులు శిక్షణ సమయంలో నేర్చుకున్న నైపుణ్యాన్ని వదిలేసుకునే పరిస్థితి ఏర్పడిరదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా 11వేల పైచిలుకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా, సగం మందిని కూడా ఎంపిక చేయలేదని, ఇప్పటికైనా అధికారులు శ్రద్దపెట్టి అర్హులందరినీ ఎంపిక చేసి వారికి శిక్షణ ఇవ్వడంతో పాటు టూల్ కిట్స్, ట్రైనింగ్ అలవెన్సులు, రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, జ్వాల నర్సింహారావు, దొంతు నర్సింహారావు, రవి రాథోడ్, బోయినపల్లి చంద్రశేఖర్, బండారు నరేష్, ఆర్‌వివిఎస్.యాదవ్, ఈదుల భద్రం, అంకతి పాపారావు, నాగేశ్వరరావు, రామారావు, వెంకట్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జనహృదయనేతకు ఘన నివాళులు



**కారేపల్లి, మహా:** ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి,దివంగత నేత బానోత్ మదన్ లాల్ సంస్మరణ సభను సింగరేణి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేశారు.కారేపల్లి లోని వైఎస్ఎన్ గార్డెన్ లో జరిగిన సంతాప సభకు హాజరైన పలు పార్టీల నాయకులు మాట్లాడుతూ గిరిజన బంజారా జాతిలో పుట్టిన మదన్ లాల్ అన్ని వర్గాల సంక్షేమం కోసం అనునిత్యం పరితపించే వారన్నారు. ఎమ్మెల్యేగా ఐదేళ్ల పాటు నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన మదన్ లాల్ అకాల మరణం నియోజకవర్గ ప్రజలకు తీరనిలోటని కన్నీటి పర్వమయ్యారు.భౌతికంగా మదన్ లాల్ మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇటువంటి రోజంటూ ఒకటి వస్తుందని కలలో కూడా ఊహించలేదని పలువురు కంటతడి పెట్టారు.అంతకు ముందు పలువురు నాయకులు మదన్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసిలు వాంకుడోత్ జగన్,ఉన్నం వీరేందర్,మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, హనుమకొండ రమేష్,మాజీ ఎంపీటీసీలు జడల వసంత,పెద్ద బోయిన ఉమాశంకర్, మాజీ సర్పంచులు ఇస్రావత్ బన్సీలాల్, భూక్య రమణ, గూగులోత్ సక్రూ నాయక్,ఉద్యమ నాయకులు జడల వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్,బిఆర్ఎస్ నాయకులు షేక్ గౌస్దీన్, గంగారబోయిన సత్యం,సిపిఎం మండల కార్యదర్శి కుందనపల్లి నరేంద్ర, సిపిఐ ఎంఎల్ (న్యూడేమోక్రసీ)మండల కార్యదర్శి వై ప్రకాష్.తేజ నాయక్, అంబేద్కర్ సంఘం నాయకుడు అదెర్ల రాములు, రాములు, ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణి

**కారేపల్లి, మహా:** కారేపల్లి మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాల ని పంచా యతీ కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుధవారం పంపిణి చేశారు. భజ్యాతండా, పాటిమీదిగుంపులో జరిగిన కార్యక్రమాలలో లబ్ధిదారులకు పట్టాలను అందజేశారు. ఇది మొదటి విడుత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా మాత్రమేనని, ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# ఐరన్ మ్యాన్ ఆఫ్ జెఎస్‌జెబి కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 4 (మహా):** భారత ప్రభుత్వం జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జల సంచాయి జన భాగిదారి (జెఎస్ జెబి) కార్యక్రమంలో విజేత జిల్లాల సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెజెంటేషన్‌కు ప్రత్యేకమైన ప్రశంసలు లభించాయని కలెక్టర్ కార్యాలయం తెలిపింది.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిపాదించిన “హ్టోల్ ఆఫ్ గవర్నమెంట్ హ్టోల్ ఆఫ్ సొసైటీ “ భావనను అత్యంత ప్రభావవంతంగా ఆచరణలోకి తీసుకువచ్చిన జిల్లాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుర్తింపు పొందిందని, జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, ఆంగన్‌వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్లు, జూనియర్ కళాశాలలు, రైతు వేదికలు, పోలీస్ స్టేషన్లు, పాఠశాలలు, సంక్షేమ హాస్టల్స్, వాటర్ ట్యాంక్ ప్రాంతాలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ ప్రకృతి వనాలు, రోడ్ల ఇరువైపులా ు ఇలా వివిధ ప్రదేశాలలో మొత్తం 29,103 సోక్ పిట్లు పూర్తి చేయడం జరిగింది. ఇంకా 2,581 సోక్ పిట్లు నిర్మాణం ప్రగతిలో ఉన్నాయని కలెక్టర్ కార్యాలయం తెలిపింది. ఎంజిఎన్ ఆర్ ఇజిఎస్ ద్వారా అర్హులైన రైతులకు ఫాం పాండ్స్ (నీటి కుంటలు) మంజూరు చేయడం జరిగింది. ఇప్పటివరకు 1,100 మాస్ మార్కౌట్ చేసి, ఇందులో 399 కుంటలు నిర్మాణంలో ఉన్నాయి. పెద్ద రైతులు కూడా తమ స్వంత ఖర్చుతో ఫాం పాండ్స్ త్రవ్వి మద్దతు తెలియజేశారు. సింగరేణి వారు, ఐటీసీ వారు కూడా కొన్ని వాటర్ రీచార్జ్ స్ట్రక్చర్లు వారి నిధులతో పూర్తి చేశారు.కలెక్టర్ జితేష్ పాటిల్, అన్ని ప్రభుత్వ భవనాల వద్ద కనీసం 1 స్క్వేర్ మీటర్ల సోక్ పిట్లు క్రొత్తవి ఏర్పాటుచేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో నీటి నిల్వలు లేకుండా ముందుగానే తగిన చర్యలు తీసుకోవాలన్న సంకల్పంతో అధికారులు స్వయంగా శ్రమదానం చేసి సోక్ పిట్లు నిర్మించారు. ఈ కృషిని చూసిన ప్రజలు ప్రేరణ పొందుతూ, తమ స్థాయిలో భాగస్వామ్యం చేశారు. ఫలితంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొత్తం సోక్ పిట్లుతో నిండి కనిపిస్తోంది. ఇది ప్రభుత్వ యంత్రాంగం మరియు సమాజం కలిసినపుడు సాధ్యమయ్యే విజయానికి ఓ ప్రతీకగా నిలిచిందని కలెక్టర్ కార్యాలయం తెలిపింది అలస్యంగా ప్రారంభించినా, 29,103 సోక్ పిట్స్ నిర్మించి కేటగిరీ 3లో నిలిచిన జిల్లాకు కేంద్రం నుంచి సిఎస్ఆర్ మద్దతు అందించబడుతుందని హామీ ఇచ్చారు. భారత ప్రభుత్వ అధికారులు, మంత్రుల ప్రశంసలు మండల స్థాయి అధికారులు, వారి ఫీల్డ్ సిబ్బందికే చెందుతాయి. వారే ఈ విజయానికి శ్రమించిన నిజమైన శ్రేయోభిలాషులు. సోక్ పిట్ ప్రచారాన్ని అర్థంతో స్వీకరించి, అంకితభావంతో అమలు చేసిన వారందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పేర్కొన్నారు.



## ఇందిరమ్మ గృహ నిర్మాణ పత్రాలు పంపిణీ

**కామేపల్లి, మహా:** మండల పరిధిలోని ఉటుకూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణం చేపట్టే లబ్ధిదారులకు పత్రాలను బుధవారం పంచాయతీ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పోట్ల శ్రీకాంత్ ల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ప్రభుత్వ నిబంధనల ప్రకారం గృహ నిర్మాణం సకాలంలో చేపట్టాలని పేర్కొన్నారు. అర్హులైన వారికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ లబ్ధిదారులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**కామేపల్లి, మహా:** గామాల్లోని రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కామేపల్లి తాహసిల్దార్ సుధాకర్, డిప్యూటీ తాహసిల్దార్ రఫీ లు అన్నారు. మండల పరిధిలోని ఊటుకూరు, లాల్య తండా గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు ఈ సందర్భంగా వారు రైతుల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రైతులు భూ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. సమస్యలు పరిష్కరించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు సక్రు, విజయలక్ష్మి, సిబ్బంది కన్నమాల శ్రీనివాస్, రమేష్, బావ్ సింగ్, మోసం రవి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నిర్విరామంగా అందించిన సేవలకు ప్రత్యేక ధన్యవాదాలు





**ఖమ్మం,మహా:** దశాబ్దాల కాలంగా ప్రజలకు నిర్విరామంగా వివిధ దశలలో సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లో మే నెలలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన 12 మంది ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.మే నెలలో ఖమ్మం జిల్లాలో అటవిశాఖలో పనిచేసిన జి. గురువయ్య, వైద్యశాఖలో వివిధ హెూదాలో పనిచేసిన యం. మెహన్, జి. ఉమాదేవి, ఎన్. వసంత, వై. సరస్వతి, సిహెచ్. రాజ కొమురమ్మ, పంచాయతీరాజ్ శాఖలో పనిచేసిన టి. నాగేశ్వరరావు, వై.వి. రమణ, వంట సిబ్బందిగా సేవలు అందించిన జి. అప్పమ్మ పశుసంవర్ధక శాఖలో యండి.రఫీ అహ్మద్ ప్రభుత్వ విధులలో పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## విపత్తులపై అవగాహన కార్యక్రమం



**ఖమ్మం, మహా:** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఖమ్మం కలెక్టర్ ఆదేశాల మేరకు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో, జూన్ నెలలో 20 రోజులపాటు వర్షాలు, వరదలు, ఇతర ప్రకృతి విపత్తులపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టబడుతున్నారు. ఈ నేపథ్యంలో, మున్నేరు నది ఒడ్డు , లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల కోసం, న్యాయబజార్ కళాశాల ప్రాంగణంలో విపత్తులపై అవగాహన, రెస్క్యూ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ టీం కమాండర్ గౌతమ్ కుమార్ , ఆయన బృందం పాల్గొన్నారు. వారు స్థానిక ప్రజలకు విపత్తులు సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై, తగిన ముందు జాగ్రత్త చర్యలపై, మరియు స్వీయ రక్షణ మార్గాలపై సమగ్రంగా సూచనలు ఇచ్చారు.

## ఆపరేషన్ సిందూర్ వీరుడు సంపత్‌కు ఘన సన్మానం



**ఖమ్మం సిటీ, మహా:** దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టే సైనికులు మన సమాజానికి ప్రేరణ. అలాంటి వీరులను గుర్తించి, గౌరవించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపైనా ఉంది. ఖమ్మం జిల్లా నుంచి ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఆర్మీ వీరుడు కొత్త సంపత్‌కు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్), జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరగడం, సామాజిక బాధ్యతను చాటిచెప్పే సందర్భంగా నిలిచింది. టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తదితరులు పాల్గొని జవాను సంపత్‌ను శాలువాతో సత్కరించడం విశేషం. ఖమ్మం జిల్లా యువకుడైన ఆర్మీ జవాన్ కొత్త సంపత్ దేశ రక్షణ కోసం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో కీలకంగా పాల్గొన్నాడు. తన సేవలకు గుర్తింపుగా, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, టిడబ్ల్యూజేఎఫ్ నేతలు పాల్గొని సంపత్‌కు శాలువా కప్పి, జ్ఞాపిక అందజేశారు.

# గుండెపోటుతో సీసీ మృతి



**నేలకొండపల్లి, జూన్ 4 మహా:** అప్పటి వరకు పండుగ సంబురంలో కుటుంబ సభ్యులు...బంధువులు, స్నేహితుల మధ్య గడిపి.. ఒక్క సారిగా కుప్పకూలిపోయాడు...హాస్పిటల్ కు తీసుకరాగానే..అప్పటికే గుండె పోటు తో మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న భార్య ఒక్క సారిగా షాక్ కు గురై అపస్మారక స్థితి కి వెళ్లింది... వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆజయ్ తండా కు చెందిన తేజావత్ శ్రీనివాసరావు (40) వైరా మండల సమాఖ్య లోని మండల క్లస్టర్ కో-ఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు. భార్య సునీత నేలకొండపల్లిలి మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్నారు. మండలం లోని మంగాపురంతండా లో జరిగే ఇంటి ముత్యాలమ్మ తుల్జ భవాని పండుగ కు బంధువుల ఇంటికి వెళ్లారు. అక్కడ అందరితో సంతోషంగా గడిపారు. బుధవారం మధ్యాహ్నం. చాతిలో నొప్పిగా ఉందని చెప్పగానే కుటుంబ సభ్యులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకొచ్చారు. కానీ అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. అప్పటి వరకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులతో గడిపిన శ్రీనివాసరావు మృతి ని తట్టుకోలేకపోయారు. విషయం ను భార్య సునీత కు తెలియటంతో ఒక్కసారిగా షాక్ కు' గురైయ్యారు. ఆమె ను బంధువులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో చేర్పించి ప్రథమ చికిత్స చేయించారు. చాలా సేపటికి కోలుకున్నారు. హస్పిటల్ లో ఒక పక్క భర్త మృతదేహం, మరో పక్క భార్య మంచంలో చికిత్స చేస్తుండటంతో బంధువులు, హస్పిటల్ కు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి కన్నీరు మున్నీరుగా విలపించారు.

# దేవాలయం పున ప్రతిష్ట మహోత్సవంకు మంత్రికి అహ్వానం



**నేలకొండపల్లి, జూన్ 4 మహా:** మండలం లోని గువ్వలగూడెం లో గంగమ్మ దేవాలయం పున ప్రతిష్ట మహోత్సవం కు రావాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి అహ్వానించారు. బుధవారం క్యాంపు కార్యాలయం లో కమిటి ప్రతినిధులు కలిసి అహ్వాన పత్రిక ను అందించారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ దేవాలయం, విగ్రహ పున ప్రతిష్ట ఈ నెల 5 నుంచి 8 వరకు జరిగే ఉత్సవాలకు రావాలని కోరారు. దేవాలయం విశిష్టత ను వివరించి. పున ప్రతిష్టకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మాజీ సర్పంచ్ లిక్కి వీరబాబు, యర్రయ్య. అమరనేని రాము తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పంచాయతీలు

**ఇల్లెందు , మహా:** తొలకరి వర్షాలు ఏదో ఒక రూపం లో పలకరించాయి. జూన్ నెలలో రైతులు తమ పంట పొలాలు సదును చేసుకునే పనిలో నిమగ్న మయ్యారు.పొలాలు దున్నే సమయం లో పల్లె ప్రాంతాలలో ఘర్షణలు చోటు చేసుకుంటు న్నాయి.ఎన్నో ఏళ్లు గా కలిసి మెలిసి వ్యవసాయం సాగుచేసుకుంటున్న రైతులలో సాగు సమయం లో వస్తున్న పంచాయితీలు చిలికి చిలికి గాలి వానల మారుతున్నాయి.సాగు భూమి హద్దుల వద్ద వస్తున్న తేడాలు కొట్టకునే స్తాయికి చేరుతున్నా యి.పది మంది రైతులు ఒకే ప్రాంతం లో భూమి సాగు చేసుకునే సమయం లో అందులో ఎవరో ఒకరు హద్దుల గెట్లు జరపడం మూలన సమస్యలు తలెత్తుతున్నాయి.అప్పటి వరకు కలిసి మెలిసి వున్నవారు సాగు సమయం లో బద్ద శత్రువులు అవుతు న్నారు.తరచూ ఈ గొడవలు ఉండకపోయినా సాగు సమయం లో మాత్రం ఉత్పన్నం అవుతున్నాయి. ఈ పరిస్థితి ప్రతి పల్లెలో కొనసాగుతుంది.కొట్లాట పెట్టుకొని కేసుల పెట్టుకోవడం,పోలీస్ స్టేషన్ ల చుట్టూ తిరుగుతూ జరిగిన. నష్టం కంటే అధికంగా నష్ట పోతున్నారు.

# రెవెన్యూ సదస్సును తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**ముదిగొండ జూన్ 4 మహా:** భూసమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూభారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని,గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో,భూసమస్యల పరిష్కారానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అదనపు కలెక్టర్ పి శ్రీనివాసరెడ్డి అన్నారు.బుధవారం మండలంలో రెండవ రోజు బాణాపురం,గోకినేపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సులు జరిగాయి.గోకినేపల్లి రెవెన్యూ సదస్సును ఆయన సందర్శించారు. ఈసందర్భంగా సదస్సును తనిఖీ చేసి, భూసమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తుల స్వీకరణను పరిశీలించి రెవెన్యూ సదస్సు నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న,అభద్రత భావాన్నికి తావివ్వకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూభారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్,నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు,చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని ఆయన తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య,గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా,భూభారతి చట్టం ఉందన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూభారతిలో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు.భూమి హక్కులు ఏవిధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చన్నారు. భూసమస్యల పరిష్కారానికి,భూభారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని చెప్పారు.భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ,భూదాన్,అసైన్డ్,ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు,భూమి హక్కులు ఉండిని,రికార్డులలో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరంలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. బాణాపురం (60),గోకినేపల్లి 44 గ్రామాల్లో రైతుల నుండి మొత్తం 104 దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎలిజిబెత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ వహీదాసుల్తానా, ప్రసన్నకుమార్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలపై పోరాటాలకు సిద్ధంకండి



**నేలకొండపల్లి, జూన్ 4 మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని పేదలైన అర్హులకు ఇండ్లు మంజూరు చేయకుండా అనర్హులకు కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకు, వారి కుటుంబాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను సంపూర్ణంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాబోయే కాలంలో సిపిఐ(ఎం), ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చేపట్టే సమరశీల పోరాటాలకు కార్యకర్తల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గంజాయి డ్రగ్స్ మాదకద్రవ్యాలు నిర్మూలించాలని, ఆన్లైన్ బెట్టింగ్ యాప్లను నిషేధించాలని కోరుతూ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర జయప్రదం చేయాలని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుగ్గవీటి సరళ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక రావెళ్ల సత్యనారాయణ భవనంలో పార్టీ మండల కమిటీ సమావేశం పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివైఎఫ్ఐ చేపట్టిన యువ చైతన్య సైకిల్ యాత్ర నేడు కూసుమంచి మండలం నుండి సాయంత్రం నేలకొండపల్లి మండలంలోకి ప్రవేశించి మోటాపురం రాజేశ్వరపురం గ్రామాలలో కొనసాగుతుందన్నారు. రేపు ఉదయం తిరిగి రాజేశ్వరపురం నుండి చెన్నారం, మంగ్రాజుపల్లి, బోదులబండ, నేలకొండపల్లి, అనాసాగరం, ముజ్జుగూడెం, గువ్వలగూడెం గ్రామాల మీదుగా ముదిగొండ మండలానికి చేరుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని విమర్శించారు. గుడవర్తి నాగేశ్వరరావు, ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకన్న, బెల్లం లక్ష్మి, మందడపు మురళీకృష్ణ, దేగల వెంకటేశ్వరరావు, దండా సూర్యనారాయణ, పెద్దిరాజు నరసయ్య, ఎడ్ల తిరుపతిరావు, ఏరదేశి నరసింహారావు, కూరపాటి ప్రసాద్ పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి రూ.9.63 కోట్లు

## పల్లెలపై ప్రణాళికాబద్ధ దృష్టి... చేగొమ్మకు కోటీ 63 లక్షల అభివృద్ధి బహుమతి

## కూసుమంచి- చేగొమ్మ గ్రామాల్లో సంక్షేమ జల్లు.. ప్రతి గ్రామానికి ప్రగతి స్పర్శ.

**పాలేరు , మహా:** గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం మంత్రివర్యులు కూసుమంచి మండలంలో పర్యటించి సి.ఎం.ఆర్.ఎఫ్. చెక్కుల పంపిణీ, పలు రోడ్డు నిర్మాణ పనులకు, పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో నేలకొండపల్లి, కూసుమంచి మండలానికి చెందిన 348 మంది లబ్ధిదారులకు దాదాపు కోటి 6 లక్షల రూపాయల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. గట్టుసింగారం గ్రామంలో 23 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, చేగొమ్మ గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 13 లక్షల 50 వేలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, గైగొల్లపల్లి గ్రామంలో గైగొల్లపల్లి నుండి బచ్చోడు వరకు 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, పాలేరు గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేసిన అనంతరం, జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో 13 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న అదనపు తరగతి గది నిర్మాణానికి, నాయకన్ గూడెం గ్రామంలో 90 లక్షల అంచనా వ్యయంతో సూర్యాపేట – అశ్వారావుపేట రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఒకటిన్నర సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట చిత్తశుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. చేగొమ్మ గ్రామానికి మొత్తం ఇప్పటి వరకు 9 కోట్ల 63 లక్షల అభివృద్ధి పనులను మంజూరు చేసామని అన్నారు. చేగొమ్మ నుంచి కొండాపురం వరకు 4 కోట్ల 40 లక్షల రూపాయలతో, చేగొమ్మ నుంచి చిలక గూడెం వరకు 2 కోట్ల 70 లక్షల రూపాయలతో బీటి రోడ్డు నిర్మాణ పనులు, జీళ్ల చెరువు నుంచి చేగొమ్మ వరకు 40 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు, చేగొమ్మ నుంచి ముత్యాల గూడ వరకు కోటి 43 లక్షలతో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. చేగోమ్మ గ్రామంలోని ఎంపీపీఎస్ లో అదనపు తరగతి గది నిర్మాణ పనులకు 13 లక్షల 50 వేలతో, 20 లక్షలతో పంచాయతీ భవనం, 12 లక్షలతో అంగన్ వాడి కేంద్రం, 20 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పనులు మంజూరు చేశామని అన్నారు. చేగొమ్మ గ్రామంలో మొదటి విడతగా 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు వస్తుందని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అనర్హులకు ఎవరికైనా ఇండ్లు పొరపాటున మంజూరు చేస్తే వెంటనే రద్దు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. గత పాలకులు అమలు చేసిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ, ప్రతి నెలా గత పాలకులు చేసిన అప్పులకు 6 వేల 500 కోట్ల రూపాయల కిస్తీ చెల్లిస్తూ, ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామి అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, రేషన్ కార్డులో కొత్త సభ్యుల చేరిక, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్ ప్రయాణం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏడాది కాలంలోనే దాదాపు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి 2 లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేశామని, సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం ఎకరానికి 10 వేల నుంచి 12 వేల రూపాయలకు పెంచామని అన్నారు. పాలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గది నిర్మాణానికి శంకుస్థాపన చేసిన తర్వాత మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల వేరు వేరుగా ఏర్పాటు చేసే దిశగా భూమి గుర్తించాలని, హైస్కూల్, ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఫాలో అప్ చేసి ప్రభుత్వం నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఎంపీపీఎస్ స్కూల్ హెడ్ మాస్టర్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవు ఎస్సై గోపి

**కారేపల్లి, మహా:** కారేపల్లి నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన బైరా గోపినీ మర్యాదపూర్వకంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు కలిసి సాలువతో సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ కారేపల్లి లో శాంతి భద్రతలను కాపాడాలని ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వాంకోడోత్ జగన్ నాయక్, జడల వసంత, టిఆర్ఎస్ పార్టీ సింగరేణి మండల ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్ -సుజాత,మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్.కె గౌసుద్దీన్ , టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు భూక్య చందు నాయక్, మాజీ సర్పంచ్ సక్రు,మణికొండ నాగేశ్వరావు, తెలంగాణ ఉద్యమకారుడు సోందుల నాగరాజు, బానోత్ రాజేష్ నాయక్ ,రామారావు. మూతి కోటేశ్వరరావు. హరీష్. ఖలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకున్ని కోల్పోయాం

## బిబాలరాజు సంతాప సభలో మల్లు నందిని

**మధిర , మహా:** రాజకీయాలకతీతంగా గ్రామంలోని ప్రజల సమస్యల కోసం అంకితభావంతో పనిచేసే తాను అండగా ఉన్నానని భరోసాను కల్పించిన బాలరాజు అకాల మరణం దిగ్భ్రాంతికి గురి చేసిందని అమ్మ ఫౌండేషన్ చైర్పర్సన్ మల్లు నందిని భావోద్వేగంతో అన్నారు. ఇటీవల గుండెపోటుకు గురై మృతి చెందిన మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ధారా బాలరాజు ఆత్మీయ కూడిక కార్యక్రమానికి హాజరైన ఆమె బాలరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీకి నమ్మిన నాయకునిగా నిత్యం సమస్యలపై స్పందించే వ్యక్తిగా ప్రత్యేకించి తమ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉన్న బాలరాజు తమ మధ్య లేకుండా పోవడం బాధాకరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కార్యక్రమాలకు హాజరయ్యే సందర్భంగా తనతో ఉండి కుటుంబాలను ఓదార్చే క్రమంలో నివాళులర్పించేందుకు తనకు పూలు అందించి నా కుటుంబాలకు నాచే భరోసా కల్పించిన బాలరాజు చిత్రపటానికి పూలు వేయాల్సి వస్తుందని తాను అనుకోలేదని భావోద్వేగంతో ఆవేదన వ్యక్తం చేశారు. నిబద్ధత కలిగిన నాయకునిగా బాలరాజుకు మధిర నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజల్లో గుర్తింపు ఉన్నదని తెలిపిన ఆమె ఆయనలో లేని లోటు పూడ్చలేనిదని అన్నారు.
ఈ కార్యక్రమంలో వివిధ హొదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అనుబంధ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు



# నేనూ ఆడతా...!

**పాలేరు, మహా:** ఏరా పిల్లలు.... వాలీబాల్ ఆడుతున్నట్టునారు.... నాకో ప్లేస్ ఇవ్వండి.... నేనూ ఆడతా అంటూ తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వాలీబాల్ ఆడుతున్న విద్యార్థులతో కాసేపు ఆట ఆడారు. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా గైగోల్లపల్లి గ్రామానికి వెళ్ళి... తిరుగు ప్రయాణంలో పాలేరు గ్రామానికి వస్తున్న సమయంలో మార్గంమధ్యలోని నర్సింహులగూడెం గ్రామంలోని మైదానంలో వాలీబాల్ ఆడుతూ కనిపించిన విద్యార్థులను చూసి తన కాన్వాయ్ ను ఆపారు. నేనూ ఆడతా... నాకో ప్లేస్ ఇవ్వండి అంటూ కాసేపు వారితో కలిసి వాలీబాల్ ఆడారు. ఆట అనంతరం వారితో కాసేపు ముచ్చటించారు. ఒక్కొక్క విద్యార్థిని పలకరించి ఏం చదువుతున్నారో అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు కూసుమంచిలో మంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశామని... నాణ్యమైన విద్యను అందిస్తామని దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే చదువుకోవాలని సూచించారు. డ్రగ్స్ కు యువత బానిస అవ్వొద్దని... విక్రయాలు జరిపే వారి వివరాలు తెలిసినా... డ్రగ్స్ కు బానిసైన వారు ఎవరైనా ఉన్నా తన దృష్టికి తీసుకుని రావాలని వారితో అన్నారు. చదువుతో పాటు ఆట కూడా ముఖ్యమని చెప్పి కొత్త వాలీబాల్... క్రికెట్ కిట్ కొనుక్కోమని వాటికి అయ్యే ఖర్చుకు నగదును టీమ్ సభ్యులకు అందించారు. స్వయంగా మంత్రే వచ్చి వారితో వాలీబాల్ ఆడటంతో అక్కడి విద్యార్థుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది.



# బడి శుభ్రత... భోజనంలో నాణ్యత..!

## ఉపాధ్యాయులకు, వంట నిర్వహాకులకు శిక్షణ... 9,10 తేదిలలో జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు



### ఆహార కమిటీలతో పర్యవేక్షణ

వంటల తయారీకి నాణ్యమైన ఆహారం ను అందించేందుకు ఆహార కమిటిలను ఏర్పాటు చేసి...పర్యవేక్షణ ను మరింత పెంచాలని యోచిస్తున్నట్లు తెలిసింది. బిల్లులు ప్రతీ నెలా క్రమం తప్పకుండా చెల్లించేలా కసరత్తు చేస్తుందని సమాచారం. అసంపూర్తిగా ఉన్న వంట గదులు పూర్తి చేయాలని అధికారులు కాంట్రాక్టర్ల పై ఒత్తిడి చేస్తున్నారు. మండల స్థాయి లో స్టీరింగ్ కమిటీలు కూడ వేయాలని....ఆ కమిటీలు ప్రతీ నెలా సమావేశాలు నిర్వహించి నాణ్యతపై చర్యలు తీసుకునే విధంగా కార్యచరణ ను రూపొందించారు.

### అందరికి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు...

శిక్షణ పొందిన వారితో త్వరలోనే జిల్లా వ్యాప్తంగా 'అన్ని పాఠశాలలో పని చేస్తున్న మధ్యాహ్నం భోజన కార్మికులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పోషకాహారం పై అవగాహన కల్పించనున్నారు. బలవర్ధమైన అహారం అందించేలా చర్యలు తీసుకుంటాం

ఎస్.సత్యనారాయణ, డీఈఓ, ఖమ్మం.

**నేలకొండపల్లి, జూన్ 4 మహా:** ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం సరైన శిక్షణ లేక చిన్న చిన్న పొరపాట్ల తో పోషకాలు అందకుండా పోతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. వంట, శుభ్రత, వడ్డన తదితర అంశాల పై అన్ని పాఠశాలలో మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వహకులకు, పాఠశాల ఉపాధ్యాయులకు హైద్రాబాద్ లో ఈ నెల 4,5 తేదిలలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. ఖమ్మం జిల్లా లోని జలగం నగర్, ముష్టికుంట్ల పాఠశాల ' కు చెందిన ఉపాధ్యాయులు. వంట నిర్వహాకులు జిల్లాలోని ఇద్దరు కెజీబీవీఎస్, గురుకుల పాఠశాల కు చెందిన ఇద్దరు చొప్పున పారిశుద్ధ్య కార్మికులు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. రెండు రోజుల పాటు వారు -శిక్షణ లో పొందిన అంశాలను జిల్లా స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, వంట నిర్వహాకులు, పారిశుద్ధ్య కార్మికులకు ఈ నెల 9, 10 తేదిలలో వారు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ కార్యచరణ ను రూపొందించారు.

### రెండు రోజుల పాటు...

హైద్రాబాద్ లో హస్టల్ వసతి లేని పాఠశాలలు నుంచి జిల్లా కు ఇద్దరు ఉన్నత పాఠశాల కు చెందిన ప్రధానోపాధ్యాయులు లేదా సీనియర్ ఉపాధ్యాయులు, ఇరువురు వంట సిబ్బంది కి, వసతి గృహం ఉన్న విద్యా సంస్థల నుంచి ఒక్క అధికారి, ఇరువురు వంట సిబ్బందికి ఈ నెల 4, 5 తేదిలలో విడతల వారీగా ఒక రోజు శిక్షణ ఇస్తారు. జిల్లా స్థాయిలో ఈ నెల 9 తేది లోపు ప్రతీ కాంపెక్స్ పరిధిలో ఒక ప్రధానోపాధ్యాయుడు, ఒకరు వంట సిబ్బందికి శిక్షణ ఇస్తారు. వీరు ఈనెల 11 వ తేది లోపు అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వంట సిబ్బంది కి నాణ్యమైన భోజనం తయారీ పై శిక్షణ ఇవ్వనున్నారు.

### పోషకాల పై అవగాహన....

బియ్యం పలుమార్లు కడగటం వలన, కూరగాయలు కోసిన తరువాత కడగటం వల్ల ఇందులో ఉండే పోషకాలు, ఖనిజాలు నష్టపోతుండటంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించనున్నారు. గ్రామాలలో లభించే మునగ, తోటకూర, ఆకుకూర, కరివేపాకు, గోంగూర వంటి వాటిని ఎక్కువగా ఉపయోగించాలని సూచించనున్నారు. వంట చేసే ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవటంతో పాటు కార్మికుల వ్యక్తిగత శుభ్రత. నీరు, సామాగ్రి, పరిసరాల పరిశుభ్రత. వడ్డన పై శిక్షణ ఇవ్వనున్నారు. వంట-వార్పు సమయంలో మాస్కులు ధరించటం తదితర అంశాలపై శిక్షణ ' ఇవ్వనున్నారని విద్యాశాఖాధికారులు తెలిపారు.